# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 405 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.06.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ

అభ్యంతరం లేని నివాస స్థలాకు డిసెంబర్ లోగా రెగ్యులరైజేషన్ పూర్తి

2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0

భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్

ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సూచనల ఆధారంగా నిర్ణయం

ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు



**అమరావతి నివాస్ న్యూస్ జులై 5**

ఏ మంత్రి పర్యటనకు వెళితే ఆ శాఖ అధికారులే ప్రోటోకాల్ లో వెళ్లేలా ఆదేశాలు సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ శాఖపై రివ్యూలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు

# ప్రధాని మోదీకి ట్రినిడాడ్ అత్యున్నత జాతీయ పురస్కారం



**ఢిల్లీ/హైదరాబాద్ వివాస్ న్యూస్ జులై 5**

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ లో ఆదేశ అధ్యక్షురాలు క్రిస్టిన్ కార్ల కంగాలు నుంచి పురస్కారం స్వీకరించిన మోదీ 140 కోట్ల మంది భారతీయుల తరఫున పురస్కారం అందుకున్నట్లు తెలిపిన మోదీ.

# యుపిఎస్ కు ఎన్పీఎస్ ప్రయోజనాలు

న్యూఢిల్లీ : జాతీయ పెన్షన్ వ్యవస్థ (ఎన్పీఎస్) కింద లభించే పన్ను ప్రయోజనాలను ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)లో చేరే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు విస్తరించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. యుపిఎస్ ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్పీఎస్ లో భాగమైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తక్కువ పెన్షన్ మాత్రమే పొందుతున్నారని తీవ్ర విమర్శలు వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ ని ఏర్పాటు చేసింది. ఇది గత జనవరిలో ప్రకటించబడింది. ఇది ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చింది.

# దోషుల పట్ల కఠినంగా వ్యవహరించాలి సీఎం రేవంత్ రెడ్డి

**నిస్సహాయకులకు అండగా - లైంగిక దాడికి గురైన పిల్లల రక్షణ మరియు హక్కులు" సదస్సులో సీఎం**



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జులై 5**

సోషల్ మీడియాలో ద్వారా బాలలపై జరుగుతున్న లైంగిక దాడుల విషయంలో ఎలాంటి జాలి చూపకుండా దోషుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో "నిస్సహాయకులకు అండగా – లైంగిక దాడికి గురైన పిల్లల రక్షణ మరియు హక్కులు" అన్న అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పిల్లలపై జరుగుతున్న హేయమైన నేరాలను నియంత్రించడమే కాకుండా బాధితులకు చట్టపరంగా, నైతిక పరంగా మాత్రమే కాకుండా అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.బాలికలు, మహిళలకు రక్షణ కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. వారి రక్షణ కోసం తెలంగాణలో భరోసా ప్రాజెక్టును చేపట్టాం. భరోసా ప్రాజెక్టు కింద ప్రస్తుతం 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా బాధితులకు పోలీసు సహకారమే కాకుండా న్యాయపరమైన, వైద్యపరమైన సహాయం అందించడంతో పాటు సానుకూల వాతావరణంలో వారికి అవసరమైన కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంది. ఈ కోర్టుల ద్వారా కేసులను సత్వరం పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం కల్పించడం, భవిష్యత్తులో వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్న లక్ష్యంతో వీటిని ప్రారంభించాం. పోక్సో చట్టం (పి ఓ సి ఎస్ ఓ యాక్ట), జువెనైల్ చట్టాల ఆచరణలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించాలి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి వేదన కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. న్యాయం కేవలం కోర్టుల్లోనే లభించాలనే కాకుండా, ఈ ప్రక్రియలో ప్రతి దశలోనూ వారికి అవసరమైన అండదండలు లభించాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో పాటు అన్ని దశల్లోనూ బాధితులకు న్యాయం దక్కాలి, రక్షణ కల్పించాలి.న్యాయం దక్కడం అంటే కేవలం దోషులకు శిక్షలు విధించడం వరకే సరిపోదు. బాధితుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు ఉండాలి. వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి.అత్యంత హేయమైన ఇలాంటి నేరాలను నియంత్రించడంలో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, పౌర సమాజంలోని ఇతర భాగస్వామ్య సభ్యులందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం.జరిగిన అన్యాయంపై తమ గొంతు వినిపించలేని వారికి అండగా నిలవాలన్న ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహించడం ఎంతో అవసరం. అందుకు న్యాయ వ్యవస్థ సభ్యులు, పోలీసు అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, పౌర సమాజానికి అభినందనలు..." అని అన్నారు.ఈ ప్రారంభ సదస్సులో యునిసెఫ్ ప్రతినిధి సింథియా మెకాఫ్రే , డీజీపీ జితేందర్ , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ అధికారులు, పోలీసు అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో పాటు పౌర సమాజంలోని భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు హాజరయ్యారు.

# ఢిల్లీలో ఉండే మోడీ అయినా.. గల్లీలో ఉండే కేడీ అయినా రండీ తేల్చుకుందాం..

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జులై5**

ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు.

చర్చకు సిద్ధమా....?!

ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు సీఎం. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు.

ధాన్యం ఉత్పత్తి, కొనుగోలు

ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ విజయ భేరి సభలో సీఎం ఈ మేరకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ ప్రవాస భారతీయుల ఆత్మీయ స్వాగతం

**అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ**

**బ్యూనస్ ఎయిర్స్‌లో ప్రవాస భారతీయుల ఘన స్వాగతం**

**మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించిన హోటల్ ప్రాంగణం**

**57 ఏళ్ల తర్వాత అర్జెంటీనాకు వెళ్లిన భారత ప్రధాని**

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 5**

అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఘన స్వాగతం లభించింది. బ్యూనస్ ఎయిర్స్‌లోని అల్వియర్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్న ఆయనకు అక్కడి ప్రవాస భారతీయులు 'మోదీ–మోదీ', 'జై హింద్', 'భారత్ మాతా కీ జై' నినాదాలతో బ్రహ్మరథం పట్టారు. దీంతో హోటల్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ప్రవాసులు సంప్రదాయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ప్రధానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ అక్కడి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. చాలా మంది ఆయన నుంచి ఆటోగ్రాఫ్‌లు అందుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. అంతకుముందు ఎజీజా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన మోదీకి అర్జెంటీనా ప్రభుత్వం లాంఛనప్రాయ స్వాగతం పలికింది ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యం ఉంది. దాదాపు 57 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారత ప్రధాని అర్జెంటీనాలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. "అర్జెంటీనాతో సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో బ్యూనస్ ఎయిర్స్‌లో అడుగుపెట్టాను. అధ్యక్షుడు జేవియర్ మిలీతో సమావేశమై,




విస్తృతంగా చర్చలు జరపడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. రెండు రోజుల ఈ పర్యటనలో భాగంగా మోదీ అర్జెంటీనా జాతీయ నేత జనరల్ జోస్ డి శాన్ మార్టిన్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. అనంతరం అధ్యక్షుడు మిలీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. 2019లో భారత్–అర్జెంటీనా సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరాయి. వాణిజ్యం, రక్షణ, వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ వంటి పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతోంది.

# జట్టు కట్టిన థాకరే సోదరులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ముంబయి : మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బిజెపి అప్రజాస్వామిక ఎత్తుగడల కారణంగా రెండు దశాబ్దాల కిందట వేరు కుంపట్లు పెట్టిన థాకరే సోదరులు మళ్లీ జట్టు కట్టారు. 2005లో విడిపోయిన అన్నదమ్ములు శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాకరే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ థాకరే ఒకే వేదిక పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ.. శనివారం ముంబయి వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు.



ఇందులో ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. తొలుత ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి సోదరులు ఇరువురు నివాళులర్పించారు. అనంతరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపైనా, రాష్ట్రంలోని దాని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంపైనా నిప్పులు చెరిగారు. బిజెపి అప్రజాస్వామిక ఎత్తుగడల కారణంగానే తాము విడిపోయామని, ఇప్పుడు మళ్లీ ఒక్కటయ్యామని, ఇక ఒక్కటిగానే ఉంటామని ప్రకటించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, ఆ తర్వాత జరిగే అన్ని ఎన్నికల్లోనూ కలిసే బరిలోకి దిగుతామని పేర్కొన్నారు.

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి అండగా నిలుస్తున్నామని వెల్లడి చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.


# ఏపీలో వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్లు సీఎం చంద్రబాబు



**అమరావతి నివాస్ న్యూస్ జూలై 5**

ఏపీలో రెవెన్యూ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు పేదల భూసమస్యలపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రూ.10 లక్షల విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి, రూ. 10 లక్షలు దాటిన భూములకు రూ. 1,000 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందవచ్చని తెలిపారు. అలాగే ఫ్రీహోల్డ్ భూముల సమస్యలను అక్టోబర్ 2వ తేదీ లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫ్రీహోల్డ్ భూముల అంశంలో పేదలకు లబ్ధి జరిగేలా చూడాలని సీఎం సూచించారు.

# వాహనదారులకు గుడ్ న్యూస్ ఆ మార్గాల్లో సగానికి తగ్గనున్న టోల్ ఫీజ్




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల ఫీజు నిబంధనల్లో చేసిన మార్పుల కారణంగా త్వరలో టోల్ ఛార్జీలు తగ్గే అవకాశముంది. 2008లో టోల్ ప్లాజాలకు సంబంధించి నిర్ణయించిన యూజర్ ఛార్జీలను తాజాగా సవరించింది. కొత్త రూల్స్ ప్రకారం సొరంగాలు, బ్రిడ్జిలు ఉన్న జాతీయ మార్గాల్లో టోల్ ఫీజ్ లెక్కింపు పద్ధతి మారనుంది. ఈ క్రమంలో దాదాపు సగం వరకు ఛార్జీ తగ్గే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీంతో వాహనదారులకు మేలు జరగనుంది.

# అదృశ్యమైన వారిలో ఐదుగురి ఫోటోలు లభ్యం



పటాన్ చేరు: జులై 5 (నివాస్ న్యూస్ ప్రతినిధి) పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో అదృశ్యమైన తొమ్మిది మందిలో ఐదుగురి ఫోటోలు శనివారం లభ్యమయ్యాయి. మరో నలుగురికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. విజయ్, అఖిలేష్, శివాజీ, జస్టిన్, వెంకటేష్ల ఫోటోలు లభించినప్పటికి, వారి ఆనవాళు ఇంకా లభ్యం కాలేదు. మిగిలిన నలుగురి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**48 మంది లబ్ధిదారులకు 22 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చేరు: జులై 5 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, వెంకటేష్, ఆంజనేయులు, జనార్ధన్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదంలిఫ్ట్‌లో చిక్కుకుని వ్యక్తి మృతి

**ఢిల్లీ కరోల్ బాగ్‌లోని విశాల్ మెగా మార్ట్‌లో భారీ అగ్నిప్రమాదం**
**షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా**
**అగ్నికీలలకు లక్షల రూపాయల విలువైన సరుకు దగ్ధం**
**13 ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెచ్చిన సిబ్బంది**




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కరోల్ బాగ్ ప్రాంతంలోని ప్రముఖ విశాల్ మెగా మార్ట్‌లో గత రాత్రి జరిగిన ఈ దుర్ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో లిఫ్ట్‌లో చిక్కుకుపోవడం వల్లే ఆయన మృతి చెందినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు ధ్రువీకరించారు. నిన్న సాయంత్రం 6:44 గంటల సమయంలో భవనంలోని మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మొదట మాల్ సిబ్బంది అక్కడున్న అగ్నిమాపక పరికరాలతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అవి వేగంగా స్టోర్ మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో లక్షల రూపాయల విలువైన వస్తువులు, సరుకులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది 13 ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఢిల్లీ పోలీసులు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. సుమారు రాత్రి 9 గంటల సమయానికి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగినప్పటికీ, ఇంకా భవనంలో వేడి తగ్గకపోవడంతో కూలింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఆరు ఫైరింజన్లు ఘటనా స్థలంలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చర్చల సవాళ్లు కేటీఆర్‌కు అసెంబ్లీ కన్నా ప్రెస్‌క్లబ్ గొప్ప



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 5**

నీటి వాటాల ఒప్పందాలు, బనకచర్లపై చర్చించేందుకు ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు అసెంబ్లీ పెడదాము .. చర్చకు రావాలని రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీఆర్ స్పందించారు. 72 గంటల సమయం ఇస్తున్నాం ప్రిపేర్ అయి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని రివర్స్ కౌంటర్ వేశారు. దానికి కూడా రేవంత్ రెడ్డి స్థాయికి కేసీఆర్ అక్కర్లేదని.. తాము చాలని కేటీఆర్ అన్నారు. అంటే.. అసెంబ్లీకి రారు.. కేసీఆర్ కూడా హాజరు కాదన్నమాట.నీటి ఒప్పందాలపై చర్చించడానికి, నిజాలు బయట పెట్టడానికి అసెంబ్లీ కన్నా సరైన ప్లేస్ ఉండదు. ప్రజాస్వామ్యంలో అసెంబ్లీనే ఫైనల్. చట్టసభలు కాకుండా బయట ఎక్కడ జరిగినా దానికి విలువ ఉండదు. ఈ విషయం బీఆర్ఎస్ నేతలకు .. ముఖ్యంగా కేటీఆర్‌కు తెలియనిది కాదు. అయినా ఆయన ఎందుకు ప్రెస్ క్లబ్ లో చర్చకు సవాల్ చేశారో కాంగ్రెస్ నేతలకు స్పష్టత ఉంది. అసెంబ్లీకి రావాలని తమ డిమాండ్ కాబట్టి.. ఎగగొట్టడానికి%ా% ఇలా ప్లాన్ చేశారని అనుకుంటున్నారు. జల ఒప్పందాల్లో కేసీఆర్ తీరును రేవంత్ రెడ్డి బయట పెడుతున్నారు. కృష్ణా జలాల విషయంలో ఆయన ఒప్పందం చేసుకున్న 299 టీఎంసీల గురించి..గోదావరి జలాలను సీమకు తరలించడంపై కేసీఆర్ గతంలో చేసిన ప్రకటనలపైనా బలంగా ప్రజల్లోకి వెళ్లేలా చెబుతున్నారు. ఈ క్రమంలో ఒత్తిడికి గురవుతున్న బీఆర్ఎస్.. రేవంత్ అబద్దాలుచెబుతున్నారని అంటున్నారు. నిజాలు ఏమిటో మాత్రం చెప్పలేకపోతున్నారు. మొత్తంగా %ా% జల వివాదంలో రేవంత్ అడ్వాంటేజ్ సాధిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

# సాహితీ హాస్పిటల్ లో ఘనంగా రక్తదాన శిబిరం

## జన్మదినాన్ని సేవాకార్యక్రమంగా మలిచిన డైరెక్టర్ సాహితీ రాము





**సంగారెడ్డి, జూలై 5,నివాస్ న్యూస్,**

సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్తూ, సేవా దృక్పథంతో ముందంజ వేసిన సాహితీ హాస్పిటల్ డైరెక్టర్ సాహితీ రాము తన జన్మదినాన్ని వినూత్నంగా రక్తదాన శిబిరంగా నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని సాహితీ హాస్పిటల్ ఆవరణలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి అవసరమైన రక్తాన్ని సమకూర్చడమే కాక, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయి. సాహితీ రాము తన జన్మదినాన్ని ఇలాంటి వినూత్నంగా మలచడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 75 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు. వారిలో యువత, మహిళలు, సామాన్యులు పెద్దఎత్తున ముందుకొచ్చారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు పండ్లు, ఉపహారాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సాహితీ రాము మాట్లాడుతూ:"రక్తదానం చేయడం వల్ల అనేకమంది ప్రాణాలు కాపాడబడతాయి. ఇదే నిజమైన పుట్టినరోజు ఉత్సవం. సేవకే ప్రాధాన్యం" అని భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, స్నేహితులు,స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొని భాగస్వామ్యం చేశారు. హాస్పిటల్ ప్రాంగణం సందడిగా మారింది. రక్తదాతల సహకారంతో ఏర్పాట్లు ప్రొఫెషనల్ స్థాయిలో జరిగాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు భక్తులు ఆయనమిత్రులు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు 'ఒక' కన్నేయండి.

**వృత్తి కే డాక్టర్, కబ్జా చేయడంలో మంచి నైపుణ్యం**
**అక్రమాలకు 'అమ్ముడుపోయిన' సంగారెడ్డి మున్సిపల్ 'టి పి ఓ, కమిషనర్'!**

సంగారెడ్డి , జులై 05, నివాస్ న్యూస్.... సంగారెడ్డి పట్టణం, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగ, మురళీకృష్ణ ఆలయం వెళ్లే దారిలో ఆర్చ్ ప్రక్కన ఈ అక్రమ నిర్మాణం, కబ్జా కొనసాగుతున్నది. ప్రతి రోజు జిల్లా కలెక్టర్ వారి ఇంటి నుండి వారి కార్యాలయానికి వచ్చేదారిలో 'డాక్టర్ నేహా చౌదరి' అక్రమాలు కొనసాగుతున్నాయి. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ద్వారా పొందిన అప్రూవల్ ఫైల్ నం. 009565/ బీపీ/డీటీసీపీ /3055/0007/2022 కు భిన్నంగా, ప్రక్కన వున్నా స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం కొనసాగుతోంది. బిల్డింగ్ అనుమతి పొందే సమయంలో సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నేహా చౌదరి ద్వారా సమర్పించిన దస్తావేజులు ప్రకారం నిర్మాణానికి ససేమిరా ఒప్పుకోవడం లేదు. బిల్డింగ్ రూల్స్ చట్టాన్ని 'బుల్‌డోజ్ చేస్తూ' నియమ నిబంధనలు ఉల్లంగిస్తున్నారు. జి.ఓ నం.168 నియమ నిబంధనలు కాలరాస్తూ బరితెగించి యథేచ్ఛగా నిర్మాణం పనులు కొనసాగుతున్నవి. అక్రమదారు ప్రభుత్వ సంబంధిత శాఖ అధికారులకు కొనుగోలు చేసినట్టు బహిరంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. కాబట్టి, ఈ కబ్జాకోరు నిర్మాణం పట్ల వ్రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకున్నప్పటికీ ఈ కబ్జాదారుకి సంబంధిత మున్సిపల్ శాఖ అధికారుల ద్వారా ఎలాంటి నష్టం వాటిల్లదని అతివిశ్వాసంతో




విర్రవీగుతున్నారని సమాచారం. ఇందులో భాగంగానే పరిస్థితులు స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. అవినీతికి అమ్ముడు పోయిన టిపిఒ! అడ్డుకోలేని అసమర్థ మున్సిపల్ కమిష్నర్? అన్నట్టు అక్రమాలకు సహకరిస్తు సంగారెడ్డి మున్సిపల్ సిబ్బంది అమాయకంగా నటిస్తున్నారు. నిరంతరం జిల్లా కలెక్టర్ వచ్చి పోయే దారి కాబట్టి ఈ అక్రమ నిర్మాణం, కబ్జా అనే సమస్య పై 'ఒక కన్నేస్తే' తప్ప ఈ కబ్జాకోరల నుండి ప్రభుత్వ ఆస్తిని కాపాడలేమని అక్కడి స్థానికులు జిల్లా కలెక్టర్ పట్ల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ ర్యాలీ

## మగనూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా







నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం. ఆటో డ్రైవర్ సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ హామీ మేరకు 12వేలు ఆర్థిక భృతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం రోజు ర్యాలీ నిర్వహించి మండల తహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్రాజ్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్స్ తీవ్ర నష్టపోతున్నారని ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక భృతి అందివ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటోల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఆటో డ్రైవర్స్ ఉన్నారని అన్నారు. ఆర్టిఓ అధికారుల ,పోలీసు అధికారుల వేధింపులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపులను ఆపాలని ఉన్నారు ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు .థర్డ్ పార్టీ ఫైనాన్స్ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రోజు మొత్తంగా కష్టపడ్డ 500 నుండి 600 వరకు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ఆరోజు పోలీసుల కంట్లో పడి చలాన్ వేస్తే తీరని నష్టం ఏర్పడుతుందన్నారు. ఆర్టీఓ,పోలిస్ వేధింపులు ఆపాలని కోరారు. అంతకుముందు బస్టాండ్ నుంచి తాహాసిల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు.ధర్నా చేసారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మాగనూర్ మండలం తహాసిల్దార్ నాగలక్ష్మి కి అందజేశారు. ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు దండుబస్వరాజ్,నామలి తిమ్మప్ప,డబ్బుడు వాబయ్య, దబ్బుడు శ్రీకాంత్, రాజేందర్ గౌడ్ మేకలివెంకటేష్, జంగిటి శ్రీకాంత్,డబ్బుడు శ్రీకాంత్ కె రవి భీమరాజ్ కుమ్మరి నర్సింలు పాల్దాస్ నరేష్ సగరం మారెప్ప తదితరులు పాల్గొన్నారు

# సోషలిజం, లౌకికవాదంపై పరోక్షంగా దాడి చేస్తోన్న బిజెపి

లక్నో : సోషలిజం, లౌకికవాదంపై బిజెపి పరోక్షంగా దాడి చేస్తోందని సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. తాజాగా ఎంతో ప్రతిష్టాత్మకమైన జయప్రకాశ్ నారాయణ్ ఇంటర్నేషనల్ సెంటర్ (జెపిఎన్ఐసి)ని బిజెపిఎల్‌డిఎ (లక్నో డెవలప్‌మెంట్ అథారిటీ)కి అప్పగించాలని యోచిస్తోంది. బిజెపి నిర్ణయాన్ని అఖిలేష్ తీవ్రంగా తప్పుపట్టారు. జెపిఎన్ఐసిని ఎల్‌డిఎకి అప్పగించడం సోషలిస్ట్ ఐకాన్ జయప్రకాశ్ నారాయణ్ వారసత్వానికి అవమానంగా ఆయన అభివర్ణించారు. బిజెపి తీసుకున్న నిర్ణయం పట్ల తనెంతో నిరాశ చెందినట్లు అఖిలేష్ అన్నారు. ఎందుకంటే తాను, చౌదరి సాహబ్ జెపిఎన్ఐసి సొసైటీ వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

# బాధ్యతలు స్వీకరించగానే సీఎంకు బహిరంగ లేఖ



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 05**

నేడు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ 2023 ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన 6 గ్యారెంటీ హామీలు 600ల రోజులైనా పూర్తి కావడం లేదని ప్రశ్న మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ భారాస బాటలోనే కాంగ్రెస్ నడుస్తుందని ఎద్దేవా

# హైడ్రాకు మరోసారి మొట్టికాయలు వేసిన తెలంగాణ హైకోర్టు!




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 05**

అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది, ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు సున్నం చెరువు వద్ద ఎలాంటి సర్వే నిర్వహించకుండా, నోటీసులు జారీ చేయకుండా, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి అక్రమ నిర్మాణాల పేరుతో ఇండ్లు కూల్చుతున్నారని హైకోర్టును ఆశ్రయించిన బాధితులు ఈ పిటిషన్‌ను విచారిస్తూ అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, పిటిషనర్లు సమర్పించిన పత్రాల్లో ఎలాంటి తప్పులు లేవని తేల్చి చెప్పిన హైకోర్టు సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు సున్నం చెరువు వద్ద ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని హైడ్రాకు అదేశాలు జారీ చేసిన హైకోర్టు.

# భద్రాచలం కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న వర్గపోరు తెల్లం వెంకట్రావు / పొదెం వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూలై 5**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సంచలన వ్యాఖ్యలు దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు పై అసంతృప్తి వ్యక్తం చేసిన పొదెం వీరయ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అసలైన కాంగ్రెస్ వ్యక్తి కాదు.. వేరే పార్టీలో గెలిచి ఈ పార్టీకి వచ్చాడు ఆయన రావడం వల్ల ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగింది ఎమ్మెల్యే వెంకట్రావు ప్రవర్తనతో పార్టీకి మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసానికి కూడా భంగం కలుగుతుంది దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా... నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా మంత్రులకు మరియు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్తాను – పొదెం వీరయ్య

# గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు గడువు తేదీ

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

Dept., of GSWS – Village & Ward Secretariats - Rationalization of Functionaries - Orders issued for Transfers and Postings of functionaries on or before 30.06.2025 – Need to distribution of Pensions during the 1st week of July – Extension of time limit for Transfers & Postings up to 5th July 2025 – Amendment - Orders – Issued.

DEPARTMENT OF GRAMA SACHIVALAYAMS AND WARD SACHIVALAYAMS

G.O.MS.No. 9

Dated: 05-07-2025
Read the following:

1.G.O.Ms.No.01, GSWS Department, dated.25.01.2025.
2.G.O.Ms.No.03, GSWS Department, dated.10.04.2025.
3.G.O.Ms. No. 04, GSWS Department, dated.17.05.2025.
4.G.O.Ms.No.23, Finance (HR.I-PLG&Policy) Department, Dated.15-05-2025.
5.G.O.Ms.No.05, GSWS Department, dated.12.06.2025.
6.From the Director, GSWS, Vijayawada, vide e-file Computer.No.2886053.

**ORDER:**

In the G.O 5th read above, Government have issued certain guidelines for positioning and transferring of Functionaries based on the category of Village / Ward Secretariats, in the said GO para 7(vii) is read as follows:

"the District Collectors shall complete Rationalization & transfer process of Functionaries on or before 30.06.2025 and after 30.06.2025 no transfer of Functionaries is allowed until further orders".

02. In the reference 6th read above, the Director, GSWS, Vijayawada has stated that all HODs of (except 8 HODs) 13 erstwhile Districts have completed the transfer process but not issued orders as per instructions given vide Circular Memo No. 2879493/F(HR)/GSWS/2025, Dt. 27.06.2025 and also the 8 HODs out of 169 could not complete the transfer process with in time frame because of huge number of the functionaries to be transferred, simultaneous conduct of transfers and rationalization and the process of pension disbursement which is a flag ship program of the Government. Hence, the Director, GSWS has requested the Government to extend the time limit of transfer process of functionaries up to 5th July 2025.

03. After careful examination of the request of the Director, GSWS, Vijayawada, Government hereby extends the time limit for transfers and postings of Village / Ward Secretariat functionaries up to 5th July 2025.

04. The Director, GSWS / All the District Collectors / Appointing authorities shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

BHASKAR KATAMNENI
SECRETARY TO GOVERNMENT

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 5**

జూలై మొదటి వారం పింఛన్ పంపిణీ కార్యక్రమం ఉన్నందున ఈ గడువు జూలై 5 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం.

# ఏపీ స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ లో 170 అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

**STREE NIDHI CREDIT COOPERATIVE FEDERATION LTD.**
Government of Andhra Pradesh
Department of Rural Development
Reg. No: APFD/2/2014
Head Office :: Vijayawada

| | | |
|---|---|---|
| 1 | Name of the Post | Assistant Manager ( on Contract Basis only) |
| 2 | No. of posts | 170 |
| 3 | Jurisdiction | Anywhere in Andhra Pradesh State |
| 4 | Essential Qualification as on 01.06.2025 | Degree from any University/Institute recognized by UGC/AICTE |
| 5 | Age as on 01.06.2025 | Minimum age: 21 years<br>Maximum age: 42 years<br>However, in case of SC/ST/BC candidates the maximum age limit shall be 47 years and in case of Persons with Benchmark Disabilities the maximum age limit shall be 52 years.<br>Age relaxation for Ex-Servicemen:<br>A candidate who has served in the Armed Forces of the Indian Union is eligible for age relaxation equivalent to the length of service rendered in the Armed Forces plus 3 years.<br>The age relaxation for Ex-Servicemen is applicable only for those who have been released from Armed Forces other than by way of dismissal or discharge on account of misconduct or inefficiency. |
| 6 | Place of Domicile | Candidates who have studied 7 consecutive years from classes 4th to 10th in any district of Andhra Pradesh State only will be considered as eligible. i.e. Study certificate to that effect is required from the Head of the Institution.<br>OR<br>Residence Certificate to that effect is required from the competent authority i.e. Tahsildar in support of the claim. |
| 7 | Remuneration | Consolidated amount of Rs. 25,520 per month |
| 8 | Reservations | Rule of Reservation along with Roster System will apply |
| 9 | Period of Contract | One year only |

Page 2 of 16

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 5**

ఏపీ స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ లో ఒక ఏడాది కాంట్రాక్ట్ ప్రాతిపదికన 170 అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది.

అర్హత: ఏదైనా డిగ్రీ.

దరఖాస్తు విధానం ఆన్లైన్ లో సమర్పించాలి. ఈ నెల 7వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గడువు ఉంది. నోటిఫికేషన్, ఉద్యోగ నియమ నిబంధనలు పూర్తి వివరాలకు వెబ్ సైట్ https://www.sthreenidhi.ap.gov.in పరిశీలించండి.


# పేలిన ఫోను యువకుడికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 5**

హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ అత్తాపూర్‌లో చోటు చేసుకున్న ఘటన వివో ఫోన్ వాడిన తర్వాత జేబులో పెట్టుకున్న శ్రీనివాస్ అనే యువకుడు అప్పుడు వెంటనే హీటెక్కి.. జేబులోనే ఒక్కసారిగా పేలిపోయిన వివో ఫోన్ వెంటనే అప్రమత్తమై.. తన జేబులో నుంచి ఫోన్ తీసి పారేసిన శ్రీనివాస్ అయితే అప్పటికే ఫోన్ హీట్ అవ్వడం వల్ల శ్రీనివాస్ కాలుకి తీవ్ర గాయం పైనున్న చర్మం కాలి.. మరో లేయర్ వరకు గాయం చేరిందని తెలిపిన డాక్టర్ వెంటనే అప్రమత్తం అవ్వకపోయి ఉంటే.. తీవ్ర నష్టం జరిగిదన్న వైద్యులు

# గోషామహల్లో ఉప ఎన్నిక?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

బీజేపీ అధిష్టానంపై ఎదురుతిరిగిన రాజాసింగ్ని ఆ పార్టీ అధిష్టానం వదిలించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, ఆయన పార్టీ సభ్యత్వంతో పాటు ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్టీతో పాటు అసెంబ్లీ స్పీకర్ కూడా రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తోంది. జూబ్లీహిల్స్తో పాటే గోషామహల్కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలుంటాయి.

# నేడు బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న రామచందర్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

హైదరాబాద్ లో ఎన్.రామచంద్రరావు తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా కాసేపట్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. వేదపండితుల ఆశీర్వచనంతో ఆయన నివాసం నుంచి ర్యాలీగా బయల్దేరారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం, చార్మినార్లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పరిశ్రమలను తనిఖీ చేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయాలి

**-కార్మికుల భద్రతను గాలొకొదిలేసే కంపెనీల పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-పాశమైలారం సిగాచి కంపెనీ ఘటనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి**

**-ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**

**పటాన్ చేరు: జులై 5 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**



నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ పరిశ్రమలను తనిఖీ చేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేయాలని, కార్మికుల భద్రతను గాలొకొదిలేసే కంపెనీల పై కఠిన చర్యలు తీసుకొని పాశమైలారం సిగాచి కంపెనీ ఘటనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రభుత్వం తగుజాగ్రత్తలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం కారణంగానే సిగాచి ఘటన జరిగిందని రాష్ట్ర చరిత్రలో అతి పెద్ద ప్రమాదంగా జరిగిందని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. సంబధిత శాఖల అధికారులు పరిశ్రమలను తనిఖీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అందుకే కంపెనీ యజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తూ కార్మికుల ప్రాణాలు తీస్తున్నారని భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిబంధనలను తుంగలొతొక్కుతున్నా

అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు

బొల్లారం పాశమైలారం పారిశ్రామిక వాడల్లో నిరంతరం ప్రమాదాలు జరుతున్నా భాద్యులైన కంపెనీ యజమానుల పై సంబధిత శాఖల అధికారుల పై చర్యలు తీసుకోకపోవడం భాధాకరమని మెట్టుశ్రీధర్ పేర్కొన్నారు కంపెనీల చట్టాలను కార్మిక చట్టాలను పర్యావరణ చట్టాలేవి కూడా అమలు కలవడం లేదని అతి పెద్ద పారిశ్రామిక వాడలైన బొల్లారం పాశమైలారం ప్రాంతాల్లో కార్మికుల కోసం అత్యవసర పరిస్థితుల్లో తరలించడానికి అంబులెన్సులను, హాస్పిటల్ తో పాటు అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది ఈ ఘటన ప్రభుత్వాన్ని మెల్కొలిపే అంశమని ఇప్పటికైనా ప్రభుత్వం తగుచర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని సిగాచి ప్రమాదంలో మరణించిన భాధితులకు క్షతగాత్రులకు పూర్తి సహాయం త్వరితగతిన అందేవిధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

# కరీంనగర్ -పదవ తరగతి విద్యార్ధులకు శుభవార్త!

**మోదీ కానుకగా 20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి**

**ప్రతి మండలానికి అదనంగా వంద చొప్పున సైకిళ్ల సరఫరా**

**డివిజన్లకు అదనంగా 50 సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమైన కేంద్ర మంత్రి**

కరీంనగర్, నివాస్ న్యూస్ జూలై 5



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులతోపాటు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా చూస్తే.... కరీంనగర్ జిల్లాలో పదో తరగతి చదువుకునే బాలబాలికలు 3096 మంది ఉన్నారు. రాజన్న సిరిసిల్లలో 3841, జగిత్యాల జిల్లాలో 1137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది వెరసి 9348 మంది బాలబాలికలు టెన్త్ క్లాస్ అభ్యసిస్తున్నారు కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అట్లాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50కి చొప్పున పంపిణీ చేస్తారు. ఇక గ్రామ పంచాయతీల వారీగా 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు. ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్ కు వచ్చాయి. తొలి దశలో ఐదు వేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. మిగిలిన సైకిళ్లు కూడా వచ్చిన వెంటనే అసెంబ్లీ నియోజకవర్గాల, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇక సైకిళ్ల ఖర్చు వివరాలకు వస్తే ఒక్కో సైకిల్ ను రూ. 4 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడ్ కు ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంకోవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు.

టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే.

ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉ ఒడకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

# కాంగ్రెస్ కూటమిలోకి మజ్లిస్ !

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 5**



కాంగ్రెస్ కూటమిలో చేరేందుకు మజ్లిస్ తహతహలాడుతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమిలో చేర్చుకోవాలని బతిమాలుతున్నారు. తమను చేర్చుకోకపోతే ఓట్లు చీలిబోయి బీజేపీ కూటమికి లాభం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల వేడి కనిపిస్తోంది. ఏడాది చివరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. బీహార్ లో ముస్లిం జనాభా గణనీయంగా ఉంటారు. అందుకే మజ్లిస్ అక్కడ కూడా పోటీ చేస్తోంది. గతంలోనూ పోటీ చేసింది. అప్పట్లో సాధించిన ఫలితాలు శూన్యం. అయితే ఇప్పుడు కూడా ఓవైసీ బీహార్ పై గట్టిగానే దృష్టి పెట్టారు. ఒంటరిగా పోటీ చేయడం కన్నా కాంగ్రెస్, ఆర్జేడీలతో కలిసి పోటీ చేస్తే నాలుగైదు సీట్లు అయినా దక్కించుకోవచ్చని అనుకుంటున్నారు. కానీ కూటమిని లీడ్ చేస్తున్న లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వి యాదవ్ మాత్రం మజ్లిస్ ను పట్టించుకోవడంలేదు. సహజంగానే ముస్లింలు ఆర్జేడీ ఓటు బ్యాంక్ గా ఉన్నారు. వారు మజ్లిస్ వెంట నడవరు. అయినా రెండు, మూడు శాతం ఓట్లు చీలినా నష్టమే. అయినా తేజస్వి మాత్రం రెడీగా లేరు. అందుకే బీఆర్ఎస్ మజ్లిస్ యూనిట్ నాయకులు తమను కూటమిలో చేర్చుకుని సీట్లివ్వాలని కోరుతున్నారు. ఓవైసీ అనుమతి లేకుండా ఆ నేతలు ఇలా లేఖలు రాయలేరు. మజ్లిస్ కాంగ్రెస్ కూటమిలో చేరితే దేశవ్యాప్తంగా రాజకీయాలు మారిపోతాయి. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ సంప్రదాయక ఓటు బ్యాంకుగా ఉన్న ముస్లింలు మజ్లిస్ కు ఓటు వేయడం వల్ల ఆ పార్టీ నష్టపోతుంది. మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉందని విశ్లేషణలు ఉన్నాయి. అదే సమయంలో తెలంగాణ వంటి రాష్ట్రాల్లో మజ్లిస్ వల్ల కాంగ్రెస్ కు ఎంతో కొంత లాభం ఉ ఒటుంది. జరగబోయే జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో మజ్లిస్ మద్దతు కాంగ్రెస్ పార్టీకి అవసరమే. అందుకే బీహార్ లో .. కాంగ్రెస్ కూటమిలోకి మజ్లిస్ చేరితే రాజకీయాల్లో మార్పులొస్తాయని అనుకోవచ్చు.

# 'సింహాచలం'లో మళ్లీ నిర్లక్ష్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖలోని సింహగిరి వరుస ప్రమాదాలకు నెలవుగా మారింది. ఈ ఏడాది ఏప్రిల్ 30న అప్పన్న చందనోత్సవంలో నాసిరకం గోడ కూలి ఏడుగురు మృతి చెందిన ఘటన మరువకముందే కొండ కింద తొలి పావంచా వద్ద గిరిప్రదక్షిణ ఏర్పాట్లలో భాగంగా వేస్తున్న రేకుల షెడ్డు శనివారం కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ జనం లేకపోవడంతో పెద్ద ముప్పే తప్పింది. తాజా ఘటనపై జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నెల 9, 10 తేదీల్లో జరగబోయే సింహాచల గిరిప్రదక్షిణ ఏర్పాట్లలో కొండపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆలయ ఇన్‌ఛార్జి ఇఒ త్రినాథరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎత్తుగా షెడ్లు వేయడానికి మనుషులైతే ఇబ్బంది అవుతుందని భావించి ప్రొక్లయినర్ వాడామని, అది స్తంభానికి తగిలి షెడ్ ఒరిగిపోయిందని తెలిపారు. విషయాన్ని కలెక్టర్‌కు తెలపగా పూర్తిగా షెడ్లను తొలగించి ఓపెన్‌గా ఉంచి క్రషర్ డస్ట్ వేయాలని సూచించారు.

## ఫ్రెండ్స్ అవమానించారని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్కు చెందిన కాటిపెల్లి నిత్య(21) హైదరాబాద్ లోని కే పి హెచ్ బి కాలనీలోని ఓ హాస్టల్లో ఉంటూ బీటెక్ 3rd ఇయర్ చదువుతోంది. ఇటీవల నిత్యను చదువులో వెనుకబడ్డావంటూ స్నేహితులు వైష్ణవి, సంజన అవమానించారు. దీంతో ఇంటికి వెళ్లిన నిత్య ఈ నెల 2న గడ్డి మందు తాగగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదుతో వైష్ణవి, సంజనలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ తెలిపారు.

## హైదరాబాద్ బాచుపల్లిలో దారుణం ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు భర్తను హత్య చేసిన భార్య



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 5**

ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు భర్తను హత్య చేసిన భార్య మద్యం మత్తులో ఉన్న భర్త గొంతు నులిమి చంపిన భార్య రాధ భర్త అంజిలప్పను హత్య చేసిన ఆత్మహత్యగా చిత్రీకరించిన రాధ.. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని మహబూబ్ నగర్?కు తీసుకెళ్లిన రాధ.. అంజిలప్ప గొంతుపై మరకలు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు.. పోలీసుల విచారణలో అంజిలప్పను తానే చంపినట్లు ఒప్పుకున్న భార్య రాధ.. రాధను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించిన బాచుపల్లి పోలీసుల

## సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్‌లో మరో 4 కోచ్‌లు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 05**

సికింద్రాబాద్-విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య పెంచినట్లు తెలిపిన దక్షిణ మధ్య రైల్వే

## 47వ సారి ఢిల్లీ వెళ్లనున్న తెలంగాణ సీఎం



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 5**

ఎల్లుండి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం పలువురు కేంద్ర మంత్రులను కలవనున్న సీఎం రేవంత్ రెడ్డి

## గోదావరికి వరద ఉధృతి

గోదావరి నీటి ప్రవాహం పెరుగుతుండడంతో పోలవరం నిర్వాసితుల్లో మళ్లీ భయాందోళన మొదలైంది. ఎగువున కురుస్తోన్న వర్షాలకు వాగులు, ఉపనదులు పొంగి గోదావరిలో వరద ఉధృతి పెరగడం వారిని కలవరపరుస్తోంది. శనివారానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 20 అడుగులకు చేరుకుంది. ఒక్క రోజు వ్యవధిలో సుమారు ఐదు అడుగుల మేర వరద పెరగడంతో ముంపు ప్రభావిత ప్రాంతాల వాసులు భీతిల్లుతున్నారు. ప్రస్తుతానికి భయపడే పరిస్థితి లేదని, వరద ముంపును ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉందని, ప్రజలు ఆందోళన చెందొద్దని అల్లూరి జిల్లా ఎటపాక తహశీల్దార్ కె.సుబ్బారావు తెలిపారు. శబరి, గోదావరి నదులు కలిసే విఆర్.పురంలోని ఒడ్డుగూడెం వాసులు గత సంఘటనలను గుర్తుచేసుకుంటున్నారు. ఒడ్డుగూడెం కాలనీ, ధర్మతాలగూడెం, శ్రీరామగిరి, చింతరేగుపల్లివాసులదీ ఇదే పరిస్థితి. ఇప్పటికే ముంపు ప్రభావిత ప్రాంతాల వారు కొండలు, గుట్టలపై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

## అమర్ నాధ్ యాత్రలో అపశృతి సహాయక చర్యలు ముమ్మరం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

జమ్ముకశ్మీర్‌లో జూలై మూడు నుంచి ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్రలో తాజాగా స్వల్ప అపశృతి చోటుచేసుకుంది. రాంబన్‌లోని చందర్‌కోట్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు యాత్రికులు గాయపడ్డారు. ఇక్కడి నుంచి పహల్గామ్‌నకు వెళ్లే రహదారిలో ఐదు బస్సులు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు.


## మతపరమైన అంశాల్లో ప్రభుత్వ జోక్యం ఉండదు భారత్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

భారత దేశంలోని ప్రతి ఒక్కరికీ మత స్వేచ్ఛ ఉందని.. అది అలాగే కొనసాగుతుందని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. మతం, విశ్వాసం, ఆచారాలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం ఎటువంటి వైఖరి తీసుకోదని ఆయన తెలిపారు. దలైలామా వారసుడిని ఎన్నుకునే అధికారం టిబెటన్ బౌద్ధుల ట్రస్టుకు ఉంటుందని విదేశాంగ శాఖ పునరుద్ఘాటించింది.

## అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేస్తూ కొన్ని బ్యాంకులు నిర్ణయం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 5**

కెనరా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జులై 1 నుంచి, బి ఓ బిజులై 2 నుంచి, ఇండియన్ బ్యాంకు జులై 7వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమలు చేస్తున్నట్లు తెలిపాయి. ఎస్. బి.ఐ.2020లోనే మినిమమ్ బ్యాలెన్స్పై రుసుమును ఎత్తివేసింది. మిగతా బ్యాంకులు సైతం ఇదే పంథాలో ముందుకెళ్లాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

## దేవుడిని అడ్డం పెట్టుకొని గంజాయి దందా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 5**

హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌లో వెలుగుచూసిన ఘటన రోహన్ సింగ్ అనే వ్యక్తి ధూల్‌పేట్ నుంచి గచ్చిబౌలికి గంజాయి సరఫరా ఈ విషయం తెలిసి.. అతని ఇంట్లో తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు తప్పుదారి పట్టించేందుకు.. దేవుని ఫోటోల వెనుక గంజాయి దాచిన రోహన్ అనుమానం వచ్చి చెక్ చేయగా పోలీసులకు 10 కిలోల గంజాయి లభ్యం గంజాయిని స్వాధీనం చేసుకొని.. రోహన్‌ను అరెస్టు చేసిన పోలీసులు -ఒరిస్సా నుంచి అతను గంజాయి తీసుకొచ్చినట్లు వెల్లడించిన అధికారులు

## చెల్లిని ప్రేమిస్తున్నాడని చంపేశాడు కాకినా డ జిల్లాలో ఘటన

**కాకినాడ నివాస్ న్యూస్ జూలై 5**



చెల్లిని ప్రేమిస్తున్నాడన్న అనుమానంతో యువకుడిపై కోపం పెంచుకున్న అన్న మందు పార్టీ అంటూ పిలిచి కిరణ కార్తీక్ ను హత్య చేసిన కృష్ణప్రసాద్ అనే యువకుడు పోలీసుల కేసు నమోదుతో భయపడి వీఆర్ఓ ముందు లొంగిపోయిన కృష్ణప్రసాద్ కాకినాడ జిల్లాలో ఒక దారుణమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. తన చెల్లిని ప్రేమిస్తున్నాడనే అనుమానంతో ఓ యువకుడిని హత్య చేసి, మృతదేహాన్ని ఖననం చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

వివరాల్లోకి వెళితే, కాకినాడ జిల్లా పి. వేమవరం గ్రామానికి చెందిన నులకతట్టు కృష్ణప్రసాద్ తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. ఇరవై రోజుల క్రితమే అతను గ్రామానికి తిరిగి వచ్చాడు. కిరణ్ కార్తీక్ తన చెల్లితో ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతున్నాడని, ప్రేమిస్తున్నాడని అనుమానించిన కృష్ణప్రసాద్ అతన్ని మందలించాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. గత నెల 24న కృష్ణప్రసాద్, అతని స్నేహితుడు దూళ్లపల్లి వినోద్ కలిసి కిరణ్ కార్తీక్‌ను పార్టీ ఇస్తామని నమ్మించి బ్రహ్మానందపురం జగనన్న లేఔట్‌కు తీసుకువెళ్లారు. అక్కడ కార్తీక్ తలను నేలకేసి కొట్టి, గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే మట్టిలో పూడ్చిపెట్టి, రెండు రోజుల తర్వాత కృష్ణప్రసాద్ హైదరాబాద్ వెళ్లిపోయాడు. కిరణ్ కార్తీక్ కనిపించకుండా పోవడంతో అతని తండ్రి వీరవెంకట రమణ గత నెల 27న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కూలీలకు ఎక్కువ డబ్బులు ఇచ్చాడని మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, మొబైల్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. విషయం బయటపడుతుందని భయపడిన కృష్ణప్రసాద్ శుక్రవారం ఉదయం సామర్లకోటకు చేరుకుని వినోద్‌ను తీసుకుని వీఆర్ఓ వద్దకు వెళ్లి తామే హత్య చేసినట్లు అంగీకరించి లొంగిపోయాడు. వీఆర్ఓ ఫిర్యాదుతో మిస్సింగ్ కేసును పోలీసులు హత్య కేసుగా మార్పు చేశారు. తహశీల్దార్ చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక్ మృతదేహాన్ని వెలికి తీశారు. హత్య జరిగి పది రోజులు కావడంతో మృతదేహం కుళ్లిపోయింది. అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తమ కుమారుడి హత్యకు కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ప్రజాభవన్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 5**

మంత్రి సీతక్క తో ముఖాముఖి కార్యక్రమంలో తమ వ్యాపార అనుభవాలను పంచుకున్న మహిళా సంఘాలు.ప్రభుత్వ చేయుతతో వ్యాపారాలు బాగా నడుస్తాన్నాయన్న మహిళలు. ప్రభుత్వ లోన్లతో పెట్రోల్ బంక్, టైలరింగ్, ఆర్టీసీ అద్దె బస్సు , అమ్మ ఆదర్శ కమిటీ , కిరాణా షాప్, సర్వీస్ సెంటర్ తదితర వ్యాపారల్లో దూసుకుపోతున్న మహిళలు. ఇందిరా మహిళా విజయాలను ఆడి పాడి సంబరాలు చేసుకున్న మహిళలు.

## అమరావతికి గ్రాంటు?

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




అమరావతి రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలకు కేంద్రం నుండి గ్రాంటుగా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నాలకు కేంద్రం నుండి సానుకూల స్పందన కూడా వచ్చిందని అధికారులు చెబుతున్నారు. అయితే, దీనికి సంబంధించి లిఖిత పూర్వకంగా ఎటువంటి స మాచారమూ రాష్ట్ర ప్రభుత్వానికి రాలేదు. దీంతో ఈ విషయం అధికారవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేంద్రం కొన్ని షరతులతో గ్రాంటు ఇచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎటువంటి షరతులు ఉ ండే అవకాశం ఉందన్న అంశంపై అధికారుల్లో ఆసక్తి కరమైన చర్చ సాగుతోంది. కొన్నేళ్లుగా నిలిచిపోయిన అమరావతి పనులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే మళ్లీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీనికోసం ప్రపంచబ్యాంకు, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకుల నుంచి 15వేల కోట్లను రుణంగా కూడా తీసుకుంది. తాజాగా ఈ నిధుల ను కేంద్రమే భరించేందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే వార్షిక రుణంలో వివిధ పథకాలకు తీసుకునే రుణాలను కూడా కలిపి చూపిస్తారు. అయితే ఈ ఏడాది రుణ విభాగంలో ప్రపంచబ్యాంకు, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకుల ద్వారా రాజధానికి తీసుకున్న 15 వేల కోట్ల రుణాలను కలిపి చూపించలేదని ఆర్థికశాఖ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. అందుకే ఈ మొత్తం గ్రాంటుగా మార్చుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇదే సమయంలో రాజధాని కోసం హడ్కో నుంచి తీసుకున్న 11 వేల కోట్లు, కెఎ ఫసి బ్యాంకు నుంచి తీసుకున్న ఐదు వేల కోట్ల రుణంపై కూడా అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ రుణాల పై కేంద్రం వద్దకు మాఫీ డిమాండ్ను తీసుకువెళ్లే ఆలోచన కూడా ఆర్థిక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులు చేస్తు న్నట్లు సమాచారం.

# " ప్రజలు ఓటు వేశారంటే...!

**వసూళ్లకు లైసెన్సు ఇచ్చారు అనుకుంటున్నారా...?**
**ప్రజాపాలన పై వ్యతిరేకత కూడగట్టుకుంటున్న ప్రజాప్రతినిధులు..!**
**చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**
**ఇసుక మాఫియా, గంజాయి ముఠాల రాకదొరగా మారిన ప్రజాప్రతినిధి**
**ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే సమయం వచ్చిందే..!**





**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 5:**

చర్ల మండలం, వెంకటాపురం మండలాల్లో ప్రజలు ఓటేసిన వ్యక్తి ఎక్కడ..? ప్రజల నమ్మకాన్ని మోసం చేసి, మాఫియాల గూటిలో ఆశ్రయం తీసుకున్నా..?

ఇసుక మాఫియా లారీలు అధిక లోడ్‌తో బ్రిడ్జిల మీదుగా నిర్లక్ష్యంగా ప్రయాణించి, వంతెనలను నాశనం చేస్తుంటే, ప్రజాప్రతినిధి ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇది కేవలం నీటి సమస్య కాదు – ప్రజల జీవితాల్ని ప్రమాదంలో నెట్టే అవినీతి పాలన సమస్య.

బ్రిడ్జిలపై మాఫియాల మోత ! ప్రభుత్వ మౌనం

చర్ల, వెంకటాపురం ప్రాంతాల్లో రాత్రింబవళ్లు అధిక బరువు లారీల దాడి కొనసాగుతోంది.

విపరీతంగా ఇసుక తరలింపుతో బ్రిడ్జిలు కుంగిపోయాయి.

పునఃనిర్మాణం జరగకపోతే, గ్రామాలు పూర్తిగా వర్షాకాలంలో ముట్టడి లో పడే ప్రమాదం ఉంది.

ఈ స్థితిలో ప్రజాప్రతినిధులు – పార్టీ మీటింగ్‌లకే పరిమితమా? లేక మాఫియాల లాభాలకు తొత్తులయ్యారా?

నకిలీ విత్తనాల విషబాంబు – రైతుల ఆత్మగౌరవంపై దాడి

వెనకటి సంవత్సరాలలో మొక్కజొన్న నకిలీ విత్తనాల సరఫరా చేయడం వల్ల వేలాది మంది రైతులకు నష్టం.

అవినీతికి పాల్పడిన కంపెనీలపై చర్యలు తీసుకోకుండా, వారిని కాపాడుతున్న నేతల వెనుక అసలు చీకటి ఒడిదుడుకులు ఎవరివి?

రైతు మిత్రుడిగా ఎన్నికైన నేత వ్యవసాయానికి శత్రువుగా మారాడని విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజలే కోర్టుకు ప్రజాప్రతినిధి ఇక అనర్హుడేనా..?

ఇప్పుడు ప్రజలే సుప్రీం కోర్టులో పిటిషన్లు వేస్తున్నారు.

"ఏవ్వడూ మా ప్రతినిధి కాదు ఇది మాఫియా ప్రతినిధి!" అంటూ నినాదాలు వినిపిస్తున్నాయి.

అవినీతి ఆధారాలు, ప్రజాధనం దుర్వినియోగంపై కోర్టులో వాదనలు వేగవంతం అవుతున్నాయి.

ప్రజల ధైర్యం ప్రజాస్వామ్యానికి నిజమైన సంకేతం.

తీర్పు: ప్రజల నిశ్శబ్దం ఇక గట్టైన నినాదం

ప్రజలు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు:

"నీకు ఓటేసింది మా చేతులు కానీ నీవు వంచించేది నీ కడుపు కోసం!"

ప్రజాస్వామ్యంలో ఓటు వేసిన ప్రజలు మోసపోతే నాయకులు అనర్హతను ఎదుర్కొనే రోజు ఎంతదూరంలో ఉంది?

ఇది కేవలం ఓ నియోజకవర్గ సమస్య కాదు – ఇది ప్రజాస్వామ్యానికి ఎదురుగా నిలిచిన అవినీతి పాలకులపై ప్రజల తిరుగుబాటు!

# ప్రజల స్వరమే శక్తి..!

## ప్రజలే పాలకుల్ని మేల్కొలిపే సాక్షి..!





**నివాస్ న్యూస్ ములుగు జిల్లా ప్రతినిధి జులై 5:**

ముత్తారం గిరిజనుల సంఘటనపై దేశవ్యాప్తంగా చర్చ – ప్రజల పోరాటం పాలకులకు బుద్ధి చెప్పిన ఘట్టం..! "ప్రజలే వంతెన కట్టారు – పాలకులు మౌనంగా తలదించుకున్నారు!"'

'ఓటు వేయించిన ప్రజా ప్రతినిధి ఎక్కడ? గిరిజనులే వంతెన గట్టుకున్నారు!"

'ప్రభుత్వం కట్టలేకపోయిన వంతెన – ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ప్రజల నిర్మాణం!"

"ప్రజాపాలన చీకటిమయం – ముత్తారం ప్రజలే దీపాలై వెలిగారు!"

"వేగంగా స్పందించని ప్రభుత్వం – నెమ్మదిగా మారుతున్న ప్రజా పోరాటం!"

"ఇది వంతెన కాదు – ప్రజల గుండె ధైర్యానికి శిలాఫలకం!"

ప్రజల సమస్యలను వారికి వారే పరిష్కరించుకుంటే ప్రభుత్వానికి చెంప కాదంటారా.. ?

విధులు మరిచిన పాలకులకు ప్రజలు తమ చేతులతో సమాధానం చెప్పారు. బ్రిడ్జ్ నిర్మాణం కోసం ఎన్ని విన్నపాలు చేసినా స్పందన రాకపోవడంతో గిరిజనులే కలల వంతెనను నిర్మించుకున్నారు. ఇది వారి నిస్సహాయత కాదు ౹ వారిదైన నమ్మకానికి ఇచ్చిన గౌరవం.

వాస్తవ పరిస్థితి:

ముత్తారం గ్రామానికి వంతెన అవసరం చాలాకాలంగా ఉన్నదే

అధికారులను పలుమార్లు కోరినా స్పందన రాలేదు

చివరికి, గ్రామస్తులే ఒక్కొక్కరిగా సొమ్ము కూడగట్టుకుని వంతెన నిర్మించారు

ప్రతిస్పందనలు:

పిట్ట శ్రీనివాస్ రెడ్డి స్పందన:

"ఇసుక మాఫియా, గంజాయి మాఫియా వల్ల బ్రిడ్జిలు ధ్వంసమవుతున్నా స్పందించని ప్రజా ప్రతినిధులు ప్రజలే వంతెన కట్టడం పాలకుల చెంప మీద బలమైన గొంతుక."

పిట్టా శ్రీనివాసరెడ్డి (సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్):

"ఇది కేవలం నిర్మాణం కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై తిరుగుబాటు. ప్రజలు ఖర్చు చేసిన మొత్తాన్ని ప్రభుత్వం వెంటనే తిరిగి చెల్లించాలి – ఇది చట్టబద్ధమైన బాధ్యత."

ప్రభుత్వాన్ని ఉద్దేశించి డిమాండ్లు:

తక్షణమే గ్రామస్థుల ఖర్చు తిరిగి చెల్లించాలి

అధికారుల నిర్లక్ష్యం పై విచారణ జరపాలి

ముత్తారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా గుర్తించాలి

బాధ్యత రహిత ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలి

ప్రజా తీర్పు :

ఈ సంఘటన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక.

పాలకులు మౌనంగా ఉండగా, ప్రజలే స్వరంగా మారారు.

ఇది ఓ గ్రామం చేసిన వంతెన కాదు

ఇది ప్రజాస్వామ్యం గెలిచిన చరిత్రాత్మక ఘట్టం!

# "సి.ఎస్.ఈ కి భూమ్ లేదు !

## డొనేషన్లకే భారీ బూమ్ ఉంది...! చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు





**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 5:**

విద్యార్థుల కలల్ని మింగేస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల, ప్రవేట్ యూనివర్సిటీల దోపిడీ రాక్షసత్వం పై ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఆగ్రహం

"చదువు హక్కు – వ్యాపారం కాదు

విద్యను అమ్మే వారు మానవత్వం మర్చినవారు" – చుంచు కుమార్

తెలంగాణలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు డొనేషన్ల పేరుతో చేస్తున్న భారీ దోపిడీపై ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త చుంచు కుమార్ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం "కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సి ఎస్ ఈ )" అనే కోర్సుకు పేరు, మోతాదు మించి అక్రమంగా వసూలు చేస్తున్న విద్యార్థుల భవిష్యత్తు అనేది అందాకారమవుతుందని – కాని భవిష్యత్తు మాత్రం బోసిపోయిందని స్పష్టం చేశారు.

"సి.ఎస్.ఈ కి భూమ్ లేదు...!

ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీలు ఒకటిగా ఒక సిండికేట్ గా మారి విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలకు ఆద్యం పోసి ప్రైవేట్ విద్యాసంస్థలకు మాత్రం డొనేషన్ బూమ్ ఉంది," ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలు నకిలీ గా సృష్టించాయని పేర్కొన్నారు ఎంత ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల పెద్ద నాటకమని ఇదంతా ఒక పెద్ద భారీ దోపిడీ అని వర్ణించారు

లక్షల రూపాయల డొనేషన్లు ..!

అమాయక తల్లిదండ్రులపై కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పేరుతో మోసపు గళాలు వేస్తూ మాయమాటలు వేస్తూ లక్షలు వసూలు చేస్తున్నారు.

ప్రైవేట్ ఇంజనీరింగ్కళాశాలలు మరియు యూనివర్సిటీలు, ఉద్యోగ అవకాశాలే లేని కోర్సులకు లక్షలాది రూపాయల ఫీజులు, లక్షల రూపాయల డొనేషన్లు వసూలు చేస్తూ ..!

విద్యార్థుల జీవితాలతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కలరింగ్ ఇస్తు, భారీ ప్రదర్శన చేస్తున్నారు. సి.ఎస్.ఈ చదివితే లక్షల జీతం వస్తుందని భ్రమ కలిగిస్తూ, బలహీన విద్యా ప్రమాణాలతో విద్యార్థులను నిరాశకర పరిస్థితుల్లోకి నెట్టేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

వాస్తవిక పరిస్థితులు – విద్యార్థుల విషాదగాథ అనుభవాలు

హైదరాబాద్ వంటి నగరాల్లో వేలాది మంది సి.ఎస్.ఈ పట్టాదారులు అద్దె గదుల్లో, ప్రైవేట్ హాస్టళ్లలో ఇంటర్వ్యూల కోసం తిరుగుతూ నిరాశతో జీవిస్తున్నారు. కాలేజీలో నేర్పేది కేవలం థియరీ మాత్రమే౹ ప్రాక్టికల్, ప్రోగ్రామింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, అనాలసిస్ నైపుణ్యాలైతే గాలికే వదిలేశారు.

"విద్య లేనివాడు వెధవ కాదు

నేర్పలేనివాడు మోసగాడు!" – చుంచు కుమార్

కళాశాలల్లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అత్యధిక కంప్యూటర్ ల్యాబరేటరీలు కరువు – అధ్యాపకులు అర్హత అంతంతమాత్రంగా విద్యార్థుల జీవితాలతో ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలు ఆడుకుంటున్నాయని చుంచు కుమార్ కుమార్ ధ్వజమెత్తారు.

చుంచు కుమార్ వివరాల ప్రకారం, చాలా ప్రైవేట్ కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు మినిమం ప్రమాణాలకూ అందవు. అధ్యాపకులైతే సబ్జెక్టుపై అవగాహన లేని వారే. దాని ఫలితంగా, సి.ఎస్.ఈ విద్యార్థులు 20 లైన్ల ప్రోగ్రాం కూడా రాయలేని స్థితికి చేరుకుంటున్నారు.

మళ్లీ కోచింగ్ కోసం లక్షలు...!

ఇంజినీరింగ్ పూర్తయిన విద్యార్థులు మళ్లీ జావా డాట్ నెట్ పైతాన్ సైబర్ సెక్యూరిటీ డాటా సైన్స్ వంటి కోర్సుల కోసం ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. అదే కాలేజీలో నేర్పాల్సింది కాని, ప్రైవేట్ ట్రైనింగ్ సెంటర్లపై మరో కోటల వ్యాపారం నడుస్తోందని, ఇది విద్యా పేరుతో మరో దోపిడీ అని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వం మౌనాన్ని వీడాలి – దోపిడీకి చెక్ పెట్టాలి

"ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలు, ప్రైవేట్ యూనివర్సిటీల విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నా, తెలంగాణ ఉన్నత విద్యా శాఖ ఎందుకు స్పందించడంలేదు?" అంటూ చుంచు కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నామమాత్ర తనిఖీలు, అనుమతుల వెనుక ఉన్న రాజకీయ నైతికతను బట్టబయలు చేశారు.

విద్యార్థులకు, తల్లిదండ్రులకు హెచ్చరిక

కళాశాల ఎంపిక ముందు పరిశీలించాల్సిన అంశాలు:

నైపుణ్యాలకోసం అవసరమైన ల్యాబ్ ఫెసిలిటీ ఉందా?

ఫ్యాకల్టీ అర్హతతో ఉన్నారా?

గత ప్లేస్‌మెంట్ రికార్డులేంటి?

విద్యా స్థాయికి తగ్గ ఫీజులు వసూలవుతాయా?

ఇవేవీ లేకపోతే, ప్రజాధర్మ పార్టీని సంప్రదించండని చుంచు కుమార్ సూచించారు.

పార్టీ పోరాటం – ఒక ఉద్యమంగా

ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు, ప్రతి దోపిడీ కళాశాల, ప్రైవేట్ యూనివర్సిటీ మూసే వరకు ప్రజాధర్మ పార్టీ పోరాడుతుంది. ఇది కేవలం విద్యా సమస్య కాదు ఇది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కోసం కలలు కానీ ఆశలపై పగబట్టే వ్యవస్థ, ఒక సిండికేట్ స్కామ్, లక్షల కోట్ల రూపాయల ఒక అంగట్లో చదువు అమ్ముకునే నీచమైన వ్యాపార వ్యవస్థను నిర్మించుకున్నారు.

"చదువులన్నీ సాక్షరత కాదు

జీవితం తీర్చే నైపుణ్యం అవసరం" చుంచు కుమార్

చదువు కోసం నైతికత, నాణ్యత, నైపుణ్యం అవసరం. సర్టిఫికెట్ కోసం కాదు సత్తా కోసం చదవండి. చదువు నాశనమైతే %-% జీవితం నశనం అవుతుంది.

తెలంగాణ సమాజం, విద్యార్థి సంఘాలు, విద్యాభిమానులు, ప్రజా సంఘాలు, మేధావులు ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి. లేకపోతే, విద్యార్థుల భవిష్యత్తు మార్కెట్లో అమ్మకానికి వచ్చేస్తుంది!

# "ఓటేసిన ప్రజలు మోసపోయారు..!

**మాఫియాల వసూళ్లకు అధికారం ఇచ్చారా..?**
**సుప్రీంకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాసరెడ్డి**
**బిజెపి లీగల్ సెల్ నాయకులు**







నివాస్ న్యూస్ ౹ ములుగు జిల్లా ప్రత్యేక ప్రతినిధి – జూలై 5

చర్ల మండలం, వెంకటాపురం మండలాల్లో ప్రజలు ఓటేసిన ప్రతినిధి ఇప్పుడు ఎక్కడ..?

ఓటు వేయించిన గ్రామస్తులు మాత్రం గోనెసంచుల బాధలతో రోడ్డెక్కారు – కానీ ప్రజా నాయకుడు మాత్రం మాఫియాల గదుల్లో తలదాచుకున్నాడు! ఇసుక మాఫియా బ్రిడ్జిలను కూల్చింది – ప్రభుత్వం మాత్రం మౌనంగా చూస్తోంది..! ఇసుక మాఫియా లారీలు అధిక లోడ్‌తో బ్రిడ్జిలపై వెళ్తుండటం, వాటిని నియంత్రించాల్సిన స్థానిక నేతల మౌనం – ఇది ప్రజల భద్రతపై శాశ్వతమైన ముప్పుగా మారుతోంది. ప్రతి వర్షాకాలంలో గిరిజన గ్రామాలు వాణిజ్య గుండా మారిపోతున్నాయి.

నకిలీ విత్తనాల వ్యాధి – రైతుల నడ్డి విరిగిన దృశ్యాలు

ప్రతిసారి ఎన్నికల ప్రచారంలో "రైతు బంధువు" అంటూ మాటలు చెప్పే నేతలు,

నకిలీ విత్తనాల సరఫరా జరిగితే మాత్రం– ఆయా కంపెనీలను కాపాడుతూ వుండటం ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.

"ఇది ప్రజాప్రతినిధి కాదు – మాఫియా ప్రతినిధి!" – కోర్టులో ప్రజల నినాదం

సుప్రీం కోర్టులో ప్రజలు వ్యక్తిగతంగా పిటిషన్లు వేశారు.

ఈ ఘటనపై స్పందించిన పిట్ట శ్రీనివాసరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు:

"ప్రజలు ఓటు వేశారని పాలనలో పాలు పంచుకోమన్నారు. కానీ ప్రజాప్రతినిధులు మాత్రం వసూళ్లలో, మాఫియాలలో పాలు పంచుకుంటున్నారు!"

"ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై చెరగని మచ్చ. ప్రజలే కోర్టుకు వెళ్లే స్థితి అంటే పాలకుల వైఫల్యం ఎంత ఘోరంగా ఉందో అర్థం అవుతోంది."

తీర్పు: ప్రజల శబ్దమే ఇప్పుడు తిరుగుబాటుగా మారుతోంది..!

ప్రజల ప్రశ్నలు మామూలు కాదు... ఈ ప్రశ్నలు కోర్టు గోడల నుంచి దేశ ప్రజలకు వినిపించేలా మారాయి.

"ఓటు వేసాం నీకు – నీ కడుపు నింపుకోవడానికి కాదు..."

"మేము నీ వెన్నంటే ఉండాలన్నాం –నువ్వు మాత్రం మాఫియాల వెన్నంటివి అయ్యావు!"

ఈ కథనం ఒక నియోజకవర్గాన్ని మాత్రమే కాదు

ఓ ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రతినిధుల చేతిలో ఎలా ద్రోహం చేస్తున్నారు అనే దాని బహిరంగ చిత్రణ.

పిట్ట శ్రీనివాసరెడ్డి వంటి న్యాయవాదుల నిశ్శబ్ద పోరాటం–ప్రజల గళంగా మారుతోంది.

# హనుమకొండలో ఘోరం!




హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ జూలై 5 ఆర్టీసీ బస్సు బీభత్సంఒకరి దుర్మరణం! హనుమకొండ తులసి బార్ వద్ద రోడ్డు దాటుతుండగా ప్రమాదం. మృతుడు మహమ్మద్ యాకుబ్ (స్పాట్ డెడ్) సిరిసిల్ల డిపో బస్సే కారణం,

డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం! పోలీసుల కేసు నమోదు, దర్యాప్తు కొనసాగుతోంది మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం ఎం జి ఎం ఆసుపత్రి కీ తరలింపు